**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12-02-2018.**

# గన్నవరం ఎయిర్‌పోర్టులో 15 రోజుల పాటు ఇమిగ్రేషన్ అధికారులకు శిక్షణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేరుపడి వేరుపడిన తరువాత ప్రజలు అదే విధంగా ప్రభుత్వం రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనించాలని కోరుకుంటూ, అభివృద్ధిలో తమవంతు తోడ్పాటును అందిస్తుండగా మరో ప్రక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా వివిధ రాష్ట్రాలు మరియు దేశాలను నుండి పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తికనబరచి ముందుకు వస్తున్నారు.

మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అత్యుత్తమంగా తీర్చిదిద్దడానికి ఎంతో కృషి చేస్తుంది.

గన్నవరం నందు గల ఎన్.టి.ఆర్ ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రమంగా ది.01.08.2017న కేంద్ర ప్రభుత్యం ప్రకటించింది త్వరలోనే ఈ విమానాశ్రమం ద్వారా ఎన్నో అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగించనున్నాయి. ప్రపంచం నలుమూలలనుండి ఎంతో మంది ప్రముఖమైన వ్యక్తులు రాకపోకలు సాగిస్తారు. వారందరితో మంచి ప్రవర్తనా మరియు గౌరవ మర్యాదలతో మెలగడానికి మన ఇమిగ్రేషన్ వింగ్ అధికారులు ఉద్యోగ ప్రమాణాలను పెంపొందించడంతో పాటు అత్యుత్తమ ప్రవర్తన కలిగి ఉండే విదంగా అధికాదులకు 15 రోజుల పాటు అనగా ది.12.02.2018 నుండి 26.02.2018 వరకు శిక్షణా తరగతులను ఈ రోజు విజయవాడ నగరపోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు, గన్నవరం ఎయిర్‌పోర్టు నందు ప్రారంభించినారు.

ది.02.01.2018 నుండి గన్నవరం ఎయిర్‌పోర్టుకు విజయవాడ లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారిని ఇమిగ్రేషన్ అధికారిగా నియమించడం జరిగింది.

ఈ శిక్షణా తరగతులను బ్యీరో ఆఫ్ ఇమిగ్రేషన్, ఐ.బి, ఎమ్,హెచ్ మరియు ఎయిర్‌పోర్టువారు నిర్వహించనున్నారు. ఈ రోజు అనగా ది.12.02.2018వ తేది 21 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ పోలీస్ కమీషనర్ గారు, జాయింట్ డైరెక్టర్ శ్రీ ఆర్.ఎ.చంద్ర శాఖర్ ఐపిఎన్ గారు, ఐజి ట్రైనింగ్ ఎన్.సంజయ్ ఐపిఎస్ గారు, విజయవాడ లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి గారు, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ శ్రీ జి.మధుసూదన్ ఐపిఎస్ గారు, ఎయిర్‌పోర్టు ఏసిపి శ్రీ జి.రాజివ్‌కుమార్ గారు, ఎస్‌బి ఏసిపి శ్రీ రమేష్ బాబుగారు మరియు విజయవాడ నగర ఏసిపిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.